జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :227 పేజీలు 8 వెల : 5 మంగళవారం 26 మే 2026

నేషనల్ హైవే అథారిటీకి
దక్కని ఊరట
రైతులకు మద్దతుగా సుప్రీం తీర్పు

2లో..

పదవుల కోసం వారు అక్కర్లేదు

పార్టీ కోసం, ఎపి అభివృద్ధి కోసం పనిచేయండి

ఎదుటి వారి విమర్శలను సహించడానికి లేము

అవసరమైతే తాట తీస్తాం: పవన్ హెచ్చరిక

2లో..

ఏపీలో కోటి ఎంఎస్ఎంఈలు
ప్రారంభం కావాలి



విజయవాడ: దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు.

"మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలి." అని చంద్రబాబు అన్నారు.

డైమండ్ హార్బర్‌లో బిజెపి అడుగు

గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది

అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి

రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష

హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు.

2లో..

ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

అప్రమత్తం అయిన కేంద్ర ప్రభుత్వం

అధికారులతో సమీక్షించిన జెపి నడ్డా

2లో..

పద్మపురస్కారాన్ని స్వీకరించిన
హర్మన్ ప్రీత్ కౌర్

2లో..

నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

పెట్రోలిపై రూ.2.61, డీజిలిపై రూ.2.71 పెంపు

తమిళనాడులోనూ
రైతుల రుణమాఫీ

కోఆపరేటివ్ బ్యాంకు రుణాల మాఫీ ప్రకటన

50వేల వరకు రుణమాఫీకి సిఎం విజయ్ ఆదేశం

రైతుల సమస్యలపై భాజపా పోరు

నేడు కనకచర్ల నుంచి
భరోసా యాత్ర

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి సకాలంలో ధాన్యం కొనకపోవడంతో కర్షకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నుంచి 'రైతు గోస.. భాజపా భరోసా' యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీశ్‌బాబు, రామారావు పటేల్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య తదితరులతో కలిసి మహేశ్వర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో కలిసి సోమవారం ఉదయం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి రైతు యాత్రకు బయలుదేరుతాం. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలోని కనకచర్ల నుంచి యాత్ర మొదలవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 30 శాతం కూడా కొనుగోళ్లు పూర్తికాలేదు. సీఎం 80 శాతం పూర్తిచేశామని చెప్పారు. ఏ లెక్క ప్రకారం చెప్పారో ఆయన జవాబు చెప్పాలి. శనగలు, పొద్దుతిరుగుడు వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు.అన్నదాతల సమస్యలపై ప్రశ్నించేందుకే భాజపా రైతు భరోసా యాత్ర చేపట్టింది. యాత్రలో భాగంగా సోమవారం సాయంత్రానికి గజ్వేల్ చేరుకుంటాం.

రాత్రి అక్కడే బస చేసి మర్నాడు భువనగిరి, జనగామ మీదుగా వరంగల్ చేరుకుంటాం. మూడో రోజు పెద్దపల్లికి చేరుకునేలా షెడ్యూల్ ఖరారైంది. మేం యాత్ర ప్రారంభిస్తున్నామని తెలిసి ఆదివారం ఉదయం గజ్వేల్‌కు కలెక్టర్ వెళ్లి లారీల లోడింగ్ వేగవంతం అయ్యేందుకు ప్రయత్నించడం సంతోషం. రాష్ట్రవ్యాప్తంగా

కలెక్టర్లు ఇదేవిధంగా కల్లాలకు వెళ్లి కొనుగోలు చేయాలి"

తెలంగాణకు రూ.9,968 కోట్లు

హైదరాబాద్: కేంద్ర 16వ ఆర్థిక సంఘం తెలంగాణకు రూ.9,968 కోట్లను కేటాయించింది. 2026-27 నుంచి 2030-31 వరకు ఈ నిధులను నిర్దేశించింది. వాటి వినియోగం, పర్యవేక్షణ, పారదర్శకతపై కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మొత్తాన్ని గ్రామీణ స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా ప్రజా పరిషత్‌లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ రహదారులు, స్ట్రీట్ లైట్‌లు, ఇతర ప్రజా సేవల కోసం వినియోగించాలని పేర్కొంది. ఆయా గ్రాంట్లను వేతనాలు, పెన్షన్ చెల్లింపుల కోసం వినియోగించరాదని నిర్దేశించింది. "ఎప్పటికప్పుడు వ్యయ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. త్రైమాసిక, వార్షిక పురోగతి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలి. వాటి ఆధారంగా సమగ్ర నివేదికలను రాష్ట్రం.. కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి. ఆడిట్‌లో గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్దడానికి చర్యలు తీసుకోవాలి. అవకతవకలు లేదా నిధుల దుర్వినియోగం జరిగిందని తేలితే చట్టపరమైన చర్యలు చేపట్టాలి. వీటిపై పరిపాలన ఉత్తర్వులు జారీ చేయాలి" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

పనితీరు ఆధారంగా...

ఐదేళ్ల కాలానికి ఆర్థిక సంఘం దేశం మొత్తానికి రూ.4,35,236 కోట్లను గ్రాంట్లుగా ఇస్తుంది. పంచాయతీలకు 80 శాతం; మండల, జిల్లా పరిషత్‌లకు 10 శాతం చొప్పున ఏటా రెండు సమాన విడతల్లో ఇవి విడుదలవుతాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో జూన్‌లో మొదటి, అక్టోబరులో రెండో విడతగా నిధులు అందుతాయి. రాష్ట్రాలు.. స్థానిక సంస్థలకు ఏ మేరకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్నాయనే అంశం ఆధారంగా రాష్ట్ర పనితీరును; పన్నుల వసూళ్లు, సొంత ఆదాయ వనరుల పెంపుదల ఆధారంగా పంచాయతీల పనితీరును పరిగణించి 20 శాతం నిధులివ్వడంపై కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది.

2026 నాటి అంచనా ప్రకారం గ్రామీణ జనాభాకు 90 శాతం, రాష్ట్ర వైశాల్యానికి 10 శాతం వెయిటేజీ ప్రాతిపదికన నిధులు కేటాయించింది. ఇలా లెక్కేసినప్పుడు గ్రామీణ జనాభాకు 1.92 శాతం, తెలంగాణ వైశాల్యానికి 0.37 శాతానికి మొత్తం రూ.4,35,236 కోట్లలో రూ.9,968 కోట్లను ఆర్థిక సంఘం రాష్ట్రానికి కేటాయించింది.

మొదటి విడత నిధుల కోసం.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి కేటాయించిన బడ్జెట్, 2025-26 ఆర్థిక సంవత్సరం ఆయా స్థానిక సంస్థల ఆడిట్ నివేదికలను సమర్పించాలి. మొదటి విడత నిధుల వినియోగ ధ్రువీకరణ, పురోగతి నివేదికల ప్రకారం రెండో విడత నిధులను కేంద్రం విడుదల చేస్తుంది. గ్రాంట్లు నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు వెళ్తాయి.

ఉదయం

పదవుల కోసం వారు అక్కర్లేదు

అమరావతి:పదవులు వచ్చిన తర్వాత చాలా మంది జనసేన నాయకులు మెత్తబడి పోయారని, అలాంటి నాయకులు జనసేనకు అవసరం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'మీ ఎదుగుదల కోసం నన్ను వాడుకోవద్దు. శత్రువులు బయట ఎక్కడో లేరు.. మన పార్టీలోనే ఉన్నారు' అంటూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేనలో ఉండగలిగేవాళ్లు మాత్రమే పార్టీలో ఉండండి అని స్పష్టం చేశారు. తాను టీడీపీ కోసం కాదు.. రాష్ట్రం కోసం సర్దుకుపోతున్నా.. అంటూ వ్యాఖ్యానించారు. ఇకపై జనసేన కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, వ్యక్తిగతంగా విమర్శిస్తే అదే స్థాయిలో బదులిస్తామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఇకపోతే కుల రాజకీయాలు, ప్రత్యర్థి పార్టీల విమర్శలు, పార్టీ అంతర్గత పరిస్థితులపై జనసేన పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో రాజకీయాలు చాలా సాఫీగా సాగిపోయాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అక్కడి రాజకీయాలను చూస్తే అసూయ కలిగేంత సులభంగా జరిగాయని అన్నారు. తాను పదేపదే కులం గురించి మాట్లాడుతున్నానని కొందరు విమర్శిస్తున్నారని పేర్కొన్న పవన్.. తాను ఎప్పుడైనా కుల నాయకుడినని చెప్పానా? మిగతా పార్టీ నేతలు కులం గురించి మాట్లాడటం లేదా? అంటూ ప్రశ్నించారు. కులాలను రెచ్చగొట్టే మనస్తత్వం సమాజానికి మంచిది కాదని సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన చర్చలపై కూడా ఆయన స్పందించారు. 'నేను అమిత్ షాతో మాట్లాడిన విషయాలు బయటవాళ్లకు ఎలా తెలుస్తాయి? ఏపీ బీజేపీ నేతలు ఎందుకు స్పందించలేదు? వైసీపీ నేత జైలుకెళ్లాలని నేను ఎందుకు కోరుకుంటాను? ఒక నాయకుడు జైలుకెళ్తే జనసేన ఎదుగుతుందా?' అంటూ వ్యాఖ్యానించారు. కేంద్ర హోంమంత్రితో రాష్ట్ర అభివృద్ధి అంశాలపైనే మాట్లాడతాం.. ఇలాంటి ఆరోపణలు చేయడం వ్యవస్థను అవమానపరచడమేనని పవన్ అన్నారు. తాను అమిత్ షాను కలిసింది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు. 'నేను అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. శత్రువు బలంగా ఉన్నప్పుడే ఎదుర్కొంటా.. బలహీనులను కాదు' అని వ్యాఖ్యానించారు. 'మాకు కూడా కోపాలు, బాధలు ఉంటాయి. చూస్తూ ఊరుకుంటామని అనుకోవద్దు. దేనికైనా ఒక హద్దు ఉంటుంది.. భరిస్తాం.. సహిస్తాం.. అవసరమైతే తాట తీస్తాం' అంటూ పవన్ హెచ్చరించారు.

ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

న్యూఢిల్లీ: ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. లెబొరేటరీలు, క్వారంటైన్ వసతులను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, ఆఫ్రికాలో ఇప్పటివరకూ 900లకు పైగా ఎబోలా అనుమానిత కేసులు వెలుగు చూశాయని డబ్ల్యూహెచ్‌ఓ తాజాగా వెల్లడించింది. 101 కేసుల్లో ఇప్పటికే వ్యాధి నిర్ధారణ అయ్యిందని వెల్లడించింది. ఇక యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, ఎబోలా వ్యాప్తి ఎక్కువగా ఉన్న డీఆర్‌సీ దేశంలో 904 అనుమానిత కేసులు వెలుగులోకి రాగా 101 మంది రోగుల్లో ఎబోలా వ్యాధి నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే 119 మంది ఎబోలా వల్లే మరణించినట్టు అనుమానాలు ఉన్నాయి. మరో 10 కేసుల్లో ఎబోలా వల్లే మరణాలు సంభించిందని కూడా పరీక్షల్లో తేలింది. మే 24 వరకూ ఉన్న వివరాల ప్రకారం,
ఉగాండాలో 5 నిర్ధారిత కేసులు, ఒక ఎబోలా మరణం వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికా దేశాల్లో జాతీయ స్థాయిలో ఎబోలా వ్యాప్తి చెందే రిస్క్ ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. ప్రపంచస్థాయి వ్యాప్తి ముప్పు కొంత తక్కువగా ఉందని పేర్కొంది.

నేషనల్ హైవే అథారిటీకి దక్కని ఊరట

రైతులకు మద్దతుగా సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ: భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భూములు కోల్పోయిన యజమానులు పెంచిన నష్ట పరిహారాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ససేమిరా అంది. యాదాద్రి - వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ వివాదంలో భూ యజమానులకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా సుప్రీంకోర్టు ఉంచినట్లు అయింది.
దాంతో రైతులకు భారీ ఉపశమనం కలిగినట్లు అయింది. అలాగే అధికారులు పెంచిన నష్టపరిహార మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని రైతులకు వెల్లడించింది. నగదు విత్‌డ్రా చేసుకుంటే తర్వాత రికవరీ కష్టమన్న ఎన్‌హెచ్‌ఏఐ వాదనను ఈ కేసు విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. కేవలం ఆర్థిక భారాన్ని సాకుగా చూపి భూ బాధితులకు అందాల్సిన న్యాయమైన పరిహారాన్ని ఆపలేరని స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులకు లోబడి పెరిగిన పరిహారం మొత్తాన్ని తెలంగాణ భూయజమానులు విత్‌డ్రా చేసుకోనున్నారు.

తమిళనాడులోనూ రైతుల రుణమాఫీ

చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రైతులకు ఉపశమనం కలిగించే కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు కోఆపరేటివ్ బ్యాంక్ నుంచి తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్టు సోమవారంనాడు ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ ప్రకారం రూ.50,000 వరరూ పంట రుణాలు తీసుకున్న సన్నకారు రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేస్తారు. రూ.50 వేలకు పైబడి తీసుకున్న రుణాలకు 50 శాతం మాఫీని ప్రకటించారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమీపంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారం 2025 మే 1 నుండి 2026 ఫిబ్రవరి 28 మధ్యకాలంలో సహకార బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు మాత్రమే తాజా రుణమాఫీ వర్తిస్తుంది. ప్రభుత్వ నిర్ణయంతో 14.22 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని, రాష్ట్ర ఖజానాపై రూ.2,044 కోట్ల భారం పడుతుందని విజయ్ తెలిపారు. కావేరీ నదిపై కర్ణాటక ప్రతిపాదిత మేకేదాటు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వ ఏవిధంగా స్పందించాలనే దానిపై కూడా ముఖ్యమంత్రి విజయ్ ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించారు. కర్ణాటక ప్రతిపాదనను తమిళనాడు వ్యతిరేకిస్తూ వస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రాలకు రావాల్సిన జలాలపై ప్రభావం పడుతుందని, రైతులకు నష్టం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వ వాదనగా ఉంది. కర్ణాటకలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల భూమిపూజ జరగడం, ఈ వివాదంపై లీగల్ స్టాటస్‌ను విజయ్ సమావేశంలో అధికారులు సమీక్షించారు. కోర్టు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుని సమగ్ర సంప్రదింపుల అనంతరం తీసుకోవాల్సిన లీగల్ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మంత్రి ఎన్.ఆనంద్, ఆధవ్ ఆర్జున, ఆర్.నిర్మల్‌కుమార్, అడ్వకేట్ జనరల్ విజయ్ నారాయణ్ తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పద్మపురస్కారాన్ని స్వీకరించిన హర్మన్ ప్రీత్ కౌర్

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాన్ని భారత మహిళల కెప్టెటన్ హర్మన్ ప్రీత్ కౌర్ స్వీకరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా హర్మన్‌ప్రీత్ పద్మ శ్రీ అవార్డును అందుకున్నారు. టీమిండియా కలను సాకారం చేసి.. మహిళా క్రికెట్ వికాసానికి తోడ్పడిన ఆమెను ఈ సందర్భంగా ముర్ము అభినందించారు. పద్మశ్రీకి ఎంపికైన రోహిత్ శర్మ మాత్రం అవార్డు వేడుకలో కనిపించలేదు. నిరుడు సొంతగడ్డపై భారత జట్టుకు వన్డే ప్రపంచకప్ కట్టబెట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. 48 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ టీమిండియాను విశ్వవిజేతగా నిలిపింది. దిగ్గజ కెప్టెన్లు డయానా ఎదుల్జి, శాంత రామస్వామి, అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్ వంటి వాళ్లకు సాధ్యమవ్వని ఘనతను సొంతం చేసుకున్న కౌర్‌ను భారత ప్రభుత్వం పద్మ శ్రీతో సత్కరించింది. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం సంప్రదాయ దుస్తుల్లో హాజరైన హర్మన్‌ప్రీత్ ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అవార్డును అందుకుంది. నవంబర్ 2న జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించిన భారత జట్టు తొలిసారి జగజ్జేతగా అవతరించింది.

డైమండ్ హార్బర్‌లో బిజెపి అడుగు

రాజమండ్రి: గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల-2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ.8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ముఖ్యంగా పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు. కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదిలో భక్తులు మురికినీళ్లలో స్నానం చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదావరి కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అలాగే, తూర్పుగోదావరి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గోదావరి నది కాలుష్యానికి కారణాలపై ఆరా తీశారు. క్లీన్ కృష్ణా, గోదావరి మిషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమ వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో కలవకూడదని హుకుం జారీ చేశారు. పరిశ్రమ వ్యర్థాలపై పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీరు సాగునీటి కాలువల్లో కలవకుండా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. మురుగునీటిని శుద్ధి చేశాకే నదులు, కాలువల్లో కలపాలని సూచించారు. మురుగునీటి హాట్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని నిర్దేశిరచారు. కాలుష్య నివారణకు కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీల్లో మురుగునీరు ఎందుకు శుద్ధి చేయట్లేదని ప్రశ్నించారు. మురుగునీటిని నేరుగా పంట కాలువల్లో ఎందుకు కలిపేస్తున్నారని నిలదీశారు. నదిలో, తాగునీటిలో మురుగునీటిని కలపడం సరికాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు

న్యూఢిల్లీ: దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై
రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు రూ.8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.19, డీజిల్ రూ.104.88కు పెరిగింది. ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్: నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా-కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూర్ లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి,శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు
కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగ సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జాతిగాయని ఆయన తెలిపారు.

బిఆర్‌ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

హైదరాబాద్: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మళ్లీ రాబోయేది కేసీఆర్.. గులాబీ జెండానే అని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఆదుకుంటామని అన్నారు. సెంట్రింగ్ కార్మికులకు బీమాతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కూకట్‌పల్లిలోని 15 డివిజన్లలో కొత్త అధ్యక్షులను నియమిస్తామని కేటీఆర్ తెలిపారు. జూన్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో కార్పొరేటర్లు నిబద్ధత కలిసిన సైనికుల్లా పనిచేశారని అన్నారు. ఎవరైతే ప్రజల చుట్టూ తిరుగుతారో.. వాళ్లకే కార్పొరేట్ టికెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. సర్వేల ఆధారంగా కార్పొరేటర్లకు టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్‌పై అవగాహన
కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మన పార్టీ తరపున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఓటు విలువైనదే.. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు సుఖంగా జీవించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని అన్నారు. రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించు కున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మీకి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయ్యిందని.. ఒక్కరికైనా రూ.2500 వచ్చాయా అని అడిగారు. కోడలుకు రూ.2500 ఇస్తామన్నాడని.. అత్తకు 4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చాడని తెలిపారు. ఇలా ప్రతి వర్గానికి శఠగోపం పెట్టారని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని కేటీఆర్ తెలిపారు. టీ హబ్ పేరిట డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నిజాం కట్టిన ఆస్పత్రులు తప్ప కాంగ్రెస్ ఒక్క ఆస్పత్రి కట్టలేదని అన్నారు. కేసీఆర్ హయాంలో నగరానికి నాలుగు వైపులా 4వేల పడకలతో టిమ్స్ పేరుతో 4 ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కేసీఆర్ నిర్మాణం చేస్తే రేవంత్ రెడ్డి కత్తెర పట్టుకుని తిరుగుతున్నాడని విమర్శించారు.

కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

హైదరాబాద్: తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి అదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు.
తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళా వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజ్ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్టు సీఎం ప్రకటించారు.

జొన్న రైతులకు అండగా వైసీపీ యువజన విభాగం తరఫున నాలుగవ రోజు అన్నదాన కార్యక్రమం.

నంద్యాల .మే 25 :-ఉదయం న్యూస్ ప్రతినిధి

గత నాలుగు రోజులగా స్థానిక గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్న జొన్న రైతులకు వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వైసీపీ ట్రెజరర్ మదన్మోహన్ రెడ్డి భోజనాల వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ పార్లమెంట్ సెక్రటరీ మరియు నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ ట్రెజరర్ మదన్మోహన్ రెడ్డి, పాణ్యం మండలం వైసీపీ యూత్ ప్రెసిడెంట్ సద్దల సుజిత్ రెడ్డి , జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగేంద్ర , జనార్ధన్, చోటు, రమేష్ .

గణప సముద్రం రైతులను మాయమాటలతో ఏమార్చిన ఎం.ఎల్.ఏ.

ఉదయం న్యూస్ వనపర్తి

మూడు ఏండ్ల కిందటే ఎకరానికి 11.50లక్షలు ఇచ్చేటట్లు ప్రభుత్వాన్ని ఒప్పించిన మాజీ మంత్రివర్యులు.అంతే పరిహారంమూడు ఏండ్ల తర్వాత ఇప్పించి తగుదున్నమా అంటూ జబ్బలు చర్చుకుంటూ ప్రకటనలు చేయడం మీకే చెల్లింది.
ఎకరానికి 20లక్షలు ఇప్పిస్తామని ప్రగల్భాలు పలికిన మేఘా,సాయిచరణ్ బ్రదర్స్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి. ఘనపురం మండల కేంద్రానికి సాగునీళ్లు అందించే కల్పతరువు లాంటి రిజర్వాయర్ ఉండాలని తలంచి అపరభగీరథునిలా కృషి చేసిన ఘనత నిరంజన్ రెడ్డి కి దక్కుతుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. 600ఎకరాలు భూసేకరణ చేసి నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఎకరానికి 7లక్షల మాత్రమే ఇవ్వాల్సి ఉండగా నా రైతులు నష్టపోతారని ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఒప్పించి, మెప్పించి మూడు ఏండ్ల కిందటే 11.50లక్షలు ఇచ్చేటట్లుగా ఖరారు చేసిన రైతు పక్షపాతి గౌరవ నిరంజన్ రెడ్డి గారని అశోక్ కొనియాడారు. ఎన్నికల ముందు ఎం.ఎల్.ఏ అభ్యర్థి మేఘారెడ్డి,ఆయన అనుంగు ఆత్మీయ సోదరుడు ఇద్దరు అపూర్వ సహోదరులు ఓట్లు దండుకోవడానికి రైతుల దగ్గరకు వెళ్లి ఒక్క నెల ఆగండి ఎకరానికి 20లక్షలు ఇప్పిస్తామని ప్రగల్భాలు పలికి ఓట్లు దండుకుని మూడున్నరెండ్ల తర్వాత అచికబూచికలు చెప్పి అదే 12లక్షలు ఎకరానికి ఇప్పించి రైతులను దగా చేసిన దగాకోరులు అపూర్వ సహోదరులు అని అశోక్ ధ్వజమెత్తారు. సిగ్గు శరం ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకారానికి 20లక్షల నష్ట పరిహారం చెల్లించాలని అశోక్ రైతుల తరపున డిమాండ్ చేశారు. చేతకాకుంటే మాకు చేతకాదు మమ్మల్ని క్షమించండి అని రైతులకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు.

44వ మహానాడును విజయవంతం చేయండి: మండల అధ్యక్షులు కాసింవళి

నందవరం(ఉదయం న్యూస్)

మండలం తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 44వ మహానాడు వేడుకలను అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని మండల కన్వీనర్ కాసిం వలి, టిడిపి నాయకులు కార్యకర్తలకు,అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ ఏడాది మహానాడు నెల్లూరు జిల్లాలోని కోడవలూరు మండలం, రాచార్లపాడు వద్ద గల ఐఎఫ్ఎఫ్సీఓ సెజ్ ప్రాంగణంలో మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు జరగనుంది.పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు కావడంతో,దీన్ని చారిత్రక ఘట్టంగా మలచాలని నాయకులు పిలుపునిచ్చారు.మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున నెల్లూరుకు తరలివచ్చి ఈ మహానాడును విజయవంతం చేయాలని కోరారు.మహానాడు ప్రాంగణంలో పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ, క్రమపద్ధతిలో కార్యక్రమాలు జరిగేలా నాయకులకు సహకరించాలని సూచించారు.ప్రభుత్వ విధానాల చర్చ: రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణ మరియు ప్రజలకు చేరువయ్యే అంశాలపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.“పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహానాడు, రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతోంది. మన జిల్లాలోనే ఈ మహానాడు జరగడం మనందరికీ గర్వకారణం. కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేద్దాం.” – మండల టీడీపీ అధ్యక్షులు కాసిం వలి నాయకులు.మహానాడుకు హాజరయ్యే కార్యకర్తల కోసం రవాణా,వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు స్థానిక పార్టీ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

అర్హతలులేనివారికి ట్రాన్స్పోర్టు కాంట్రాక్టులు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతుల అగచాట్లు, హరిగోస.

ఉదయం న్యూస్ వనపర్తి

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి.మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,రైతులను ఓదార్చిన మాజీ మంత్రివర్యులు.శ్రీధర్ రెడ్డి హత్యచేసిన హంతకులను నేటికి పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు. గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు వారి స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిప్పులు చెరిగారు.

నెలల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్న చిత్తశుద్ధిలేని ప్రభుత్వం,అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు అష్టకష్టాలు పడి పండించిన ధాన్యం నీటి పాలుఅవుతుంటే కన్నీటిపర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంటాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు ఈ దుస్థితి దాపురించిందని నిరంజన్ రెడ్డి అన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు..

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ.38,16, 958 విలువైన చెక్కులను పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ప్రభుత్వం మరియు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలు సీఎం చంద్రబాబు నాయుడు గారికి మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు.

కర్ణాటక నీటిపారుదల శాఖ మంత్రి ని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే

ఉదయం న్యూస్ వనపర్తి

కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు గౌరవ శ్రీ బోస్ రాజు ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి చాంబర్లో సోమవారం మంత్రి శ్రీహరి , వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా వారు ఆయనకు అభినందనలు తెలియజేశారుఅనంతరం నీటిపారుదల శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ మాయాజాలం..

నంద్యాల .మే 25 :-ఉదయం న్యూస్ ప్రతినిధి.

ఉద్దేశపూర్వకంగానే గోప్యంగానే వార్డుల విభజన జాబితాను ఉంచిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి... అన్ని రాజకీయ పార్టీల నేతలు నంద్యాల మున్సిపాలిటీలో వార్డుల విభజన వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది! మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఇష్టారాజ్యంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ అన్ని రాజకీయ పార్టీల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం బహిర్గతం చేయాల్సిన వార్డుల విభజన జాబితాను.. కమిషనర్ ఉద్దేశపూర్వకంగానే గోప్యంగా ఉంచారని రాజకీయ నేతలు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ తక్షణమే స్పందించి, సదరు కమిషనర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నంద్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాయాజాలం స్క్రీన్ ప్లేను తలపిస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న 42 వార్డులను 52 వార్డులుగా పెంచుతూ విభజన పూర్తి చేశారు. అయితే, రూల్స్ ప్రకారం విభజన జరిగిన 52 వార్డుల పూర్తి వివరాలను, మ్యాపులను ప్రజల పరిశీలన కోసం ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచాలి. కానీ కమిషనర్ శేషన్న మాత్రం ఈ వివరాలను అత్యంత గోప్యంగా ఉంచడం ఇప్పుడు తీవ్ర వివాదానికి దారితీసింది.

ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సదస్సు.

ఉదయం న్యూస్ రుద్రవరం.

మండల వ్యవసాయ అధికారి జి సుమతి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం మండలంలోనికోటకొండ గ్రామంలో ఖరీఫ్ సీజన్ లో ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందువలన రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని డాక్టర్ సహదేవరెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్ ఏ ఆర్ ఎస్ మార్టేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ లో వర్షాలు తక్కువగా ఉండడం వలన వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ కాల పరిమితి బెట్టను తట్టుకోగల పంటలైన ఆపరాలు పప్పు దినుసులు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు ముందుగా జీలుగా జనము లేదా పిల్ల పెసర పిఎండిఎస్ కిట్లను భూమిలో వేసి కలదున్ని భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. వరిలో విచక్షణారహితంగా ఎరువులు వాడకం తగ్గించి తగు మోతాదులో ఎరువుల యాజమాన్యం చేపట్టినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు.అలాగే తెజెస్వర్ రావు శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు సంఘటితంగా ఏర్పడి వ్యవసాయం చేయడం వలన మార్కెట్ ధరలను సొంతంగా నిర్ణయించుకొని మంచి లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ మంజునాథ్ ఆర్ ఎ ఆర్ఎస్ నంద్యాల మాట్లాడుతూ వివిధ రకాల పంటలలో వచ్చే చీడపీడల యాజమాన్యం వాటి పైన నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినది. రైతులు తప్పనిసరిగా డ్రోన్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల బృందం సమన్వయ కర్త డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన వెంటనే మేలైన విత్తన ఎంపిక ముఖ్యమని విత్తనం మంచిదైతే పంట దిగుబడులు బాగుంటాయని రైతులకు తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చెన్నయ్య మాట్లాడుతూ గతంలో వ్యవసాయం ఇప్పటికీ జరుగుతున్న వ్యవసాయం గురించి వాటి తారతమ్యాలు పంట మార్పిడి వంటి వాటిపై రైతులకు సలహాలు సూచనలు అందించడం జరిగినది. రైతులు మొక్కజొన్న బదులు సొయా చిక్కుడు ఆముదం వంటి పంటలను వేసుకోవాలని సూచించారు .జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర పంటల యాజమాన్యం రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడకుండా పసు పోషణ కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉమాదేవి గ్రామ పెద్దలు జంగిటి రాజు, వెంకటపతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలి... ఎస్సై మల్లికార్జున

జొన్నగిరిలో హిందూ,ముస్లిం పెద్దలతో పోలీసుల శాంతి సమావేశం.

తుగ్గలి:ఉదయం న్యూస్

: ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం శాంతి సమావేశం నిర్వహించారు.జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హిందూ,ముస్లిం మత పెద్దలు,గ్రామ ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ బక్రీద్ పండుగను సోదరభావంతో,మత సామరస్యంతో జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు,గొడవలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.పండుగ వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని,వదంతులు నమ్మవద్దని సూచించారు.మత పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో అన్ని మతాల వారు కలిసిమెలిసి ఉంటున్నామని,పోలీసుల సూచనల మేరకు పండుగను ప్రశాంతంగా జరుపుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడి వెంకటస్వామి, ఉప్పర్లపల్లె శ్రీనివాస గౌడ్,రాము నాయక్, జొన్నగిరి పోలీస్ సిబ్బంది,ఇరు మతాలకు చెందిన పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి వినతి పత్రం

హోళగుందఉదయం న్యూస్

మండలంలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారంజిల్లా కలెక్టర్ సిరి సీఆర్పీఎఫ్ నాయకులు మరియు మండల ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. ముఖ్యంగా హోళగుంద ఉదయం న్యూస్ మండలంలో మూతపడిన ఎస్సీ హాస్టల్‌ను తిరిగి ప్రారంభించడం, అలాగే కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ మండల కన్వీనర్ కెంచప్ప మాట్లాడుతూ, హోళగుంద మండలంలో దాదాపు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ హాస్టల్ గత కొన్నేళ్లుగా మూతపడివుండటంతో ఎస్సీ, బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సరైన వసతి లేక ప్రతిరోజూ దూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సి వస్తోందని, దీని వల్ల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. కొంతమంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాస్టల్‌ను పునఃప్రారంభించి విద్యార్థులకు వసతి, భోజనం, తాగునీరు, భద్రత మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కోరినట్లు తెలిపారు. హాస్టల్ పునఃప్రారంభమైతే వందలాది మంది పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హోళగుంద మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రస్తుతం ఉన్న సీట్లు సరిపోక అనేక మంది బాలికలు ప్రవేశాలు పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో విద్యార్థినులు దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ పరిమిత సీట్ల కారణంగా ఎంతోమంది బాలికలు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన బాలికలకు కస్తూరిబా విద్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉందని వివరించారు.కాబట్టి విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనపు సీట్లు మంజూరు చేసి పెంచాలని కలెక్టర్ కోరినట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని,అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ,అన్ లోడింగ్ వేగవంతం చేయడం, గోదాంలలో నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులు, ధాన్యం నిల్వ సామర్థ్యం వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లులకు టార్గెట్ ఇవ్వాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సూచించారు. రైస్ మిల్లులు, గోదాంలు, అపెరల్ పార్క్ లో హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న కేంద్రాల్లో కొనుగోళ్లు మరింత వేగవంతం చేసి.. పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, కేంద్రాల వారీగా ఎన్ని గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయో ముందే తెలుసుకుని, సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఈ దిశగా వాహనాలు సమకూర్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం: ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

ఆలూరు/హోళగుం ఉదయం న్యూస్ మండలం

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల ప్రాణాలను కాపాడే ఒక గొప్ప వరమని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. సోమవారం ఆలూరులోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 943584/- రూపాయల సి ఎం రిలీఫ్ ఫండ్ విలువగల చెక్కులను వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఇందులో భాగంగా హోళగుంద మండలానికి చెందిన మన్సూర్ సాబ్ కు రూ.60,834 రూపాయలు,ఎల్లార్తి గ్రామానికి చెందిన తోవి.శివ శంకర్ కు రూ.45195 రూపాయలు సి ఎం సహాయ నిధిని మంజూరు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల కార్పొరేట్ వైద్యం అందుకోలేని పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సాయం అందేలా తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు.రికార్డు స్థాయిలో సేవలువైకుంఠం జ్యోతి ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన కేవలం 8 నెలల స్వల్ప వ్యవధిలోనే, ఇది 5వ సారి చెక్కుల పంపిణీ కార్యక్రమం కావడం విశేషం. ఇంత తక్కువ సమయంలో ఐదు సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి, పేదలకు అండగా నిలవడం పట్ల స్థానిక ప్రజలు, లబ్ధిదారులు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తమకు కష్టం వస్తే తక్షణమే స్పందిస్తూ, నిరంతరం ప్రజల చెంతనే ఉంటున్న వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రసాద్ లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజలకు సేవ చేయడంలో రాజీపడము ---- వైకుంఠం జ్యోతిపేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని,భవిష్యత్తులోనూ ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలా సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని వైకుంఠం జ్యోతి స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల కన్వీనర్లు,జిల్లా స్థాయి నాయకులు,టిడిపి అనుబంధ సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అబ్దుల్ సుభాన్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి దేవరగట్టు చైర్మన్ వీరనాగప్పసీనియర్ నాయకులు, మల్లికార్జున వలి భాష హనుమంత తిక్క స్వామి మారెప్ప పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

పీజీఆర్ఎస్‌కు 309 దరఖాస్తుల స్వీకరణ
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మే 25 :- ఉదయం న్యూస్ ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఆర్డీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చివరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. చివరి సమయంలో అర్జీల పరిష్కారం చేపట్టడం వల్ల నాణ్యత తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల జిల్లాధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్థవంతమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలో అర్జీలను పరిష్కరించిన శాఖల అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 61,530 అర్జీలు స్వీకరించగా, అందులో 4,214 అర్జీలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇంకా పరిశీలించని 128 అర్జీలను వెంటనే ఓపెన్ చేసి పరిశీలించాలని ఆదేశించారు. రీఓపెన్ అర్జీల విషయానికొస్తే మొత్తం 5,310 అర్జీలు రీఓపెన్ కాగా, అందులో 5,113 అర్జీలను పరిష్కరించారని, ఇంకా 197 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో రీఓపెన్ శాతం 9.26 శాతంగా ఉందని, దాన్ని 5 శాతానికి తగ్గించేలా కృషి చేయాలని సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా అర్జీదారులతో సంబంధిత శాఖ అధికారులు చరవాణి ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించినప్పటికీ, విద్యుత్ శాఖ, పౌర సరఫరాల శాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, సెర్ప్, టిడ్కో, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ తదితర శాఖలు ఇప్పటివరకు నివేదికలు సమర్పించలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని నివేదికలు అందజేయాలని ఆదేశించారు.

"వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ఆళ్లగడ్డలో రెండు విడతలుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో 578 దరఖాస్తులు, రెండవ విడతలో 561 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని నాణ్యతతో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 153 అర్జీల స్వీకరణ

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం కలుగుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 153 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ మరియు గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 5, అడంగల్ సవరణలకు సంబంధించినవి 18, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22–ఎ భూములకు సంబంధించినవి 39, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 27, రెవెన్యూ కోర్టు విచారణలు మరియు ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 28, సర్వే మరియు రీ–సర్వేలకు సంబంధించినవి 30, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 6 దరఖాస్తులు ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన సమస్యలు

1)బనగానపల్లె మండలం తమ్మడపల్లికి చెందిన ఎ. రంగన్న తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

2)దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన

ఎ. జమాలమ్మ తాను సాగు చేసిన జొన్న పంటను మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

3)బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ఎం. పెద్ద సుబ్బారాయుడు తన అత్తకు చెందిన సర్వే నెం. 488లోని భూమిని ఇతరులు అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ఉదయం ప్రతినిధి శ్రీశైలం. శ్రీశైలంలో కొనసాగుతున్న అధిక భక్తుల రద్దీ. వేసవి సెలవల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి తరలివస్తున్న భక్తజనం

యాళ్లూరులో ప్రతిష్టాత్మక ఎం.ఎస్.ఎం.ఇ పార్కుకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

గోస్పాడు మే 25:- ఉదయం న్యూస్ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్కు" (రాష్ట్రవ్యాప్తంగా 175 ఎం.ఎస్.ఎం.ఇ ఇండస్ట్రియల్ పార్కులు) మరియు "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త" పథకంలో భాగంగా, నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో రూ. 16.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన ఎం.ఎస్.ఎం.ఇ పార్కుకు సోమవారం రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. స్థానిక యువతకు సొంత గ్రామాల పరిసరాల్లోనే ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే కాకుండా, ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన అత్యంత వేగంగా పూర్తి చేసి, త్వరలోనే పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ప్లాట్లను సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని, యాళ్లూరు పార్కుకు సంబంధించి 9 ఎకరాల భూమి ఇప్పటికే ఏపీఐఐసీ ఆధీనంలో ఉందని తెలిపారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా మౌలిక వసతుల కల్పనను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నంద్యాల జిల్లా నియోజకవర్గాల వారీగా ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల వివరాలు:

1. నందికొట్కూరు నియోజకవర్గం: తంగడంచ గ్రామం (జూపాడు బంగ్లా మండలం) – 50.00 ఎకరాలు (241 ప్లాట్లు)2. డోన్ నియోజకవర్గం: జగదుర్తి గ్రామం (డోన్ మండలం) – 36.09 ఎకరాలు (38 ప్లాట్లు)3. బనగానపల్లె నియోజకవర్గం: ఇటిక్యాల గ్రామం (కొలిమిగుండ్ల మండలం) – 59.97 ఎకరాలు (266 ప్లాట్లు – 23 కేటాయించబడ్డాయి)4. ఆళ్లగడ్డ నియోజకవర్గం: ఆర్. కృష్ణాపురం గ్రామం (ఆళ్లగడ్డ మండలం) – 44.04 ఎకరాలు (228 ప్లాట్లు)ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికినట్లయిందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, యాలూరు సొసైటీ చైర్మన్ గంగు వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, వంటివెలగల భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి , హుస్సేన్, బాలిశ్వర్ రెడ్డి , మనోజ్ , ఏపీఐఐసీ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

పంచాయితీ ట్రాక్టర్లు మూడు ఏళ్లగా వ్యక్తిగతంగా వాడుకున్న

ఇందుకూరు వైసిపి మాజీ సర్పంచ్

పంచాయతీ నిధులతో కొనుగోలు..

వ్యక్తిగత పనులకు వాడుక

మూడేళ్లుగా ఊసే లేని 'గ్రామ వాహనం

దేవీపట్నం మండలం 'ఇందుకూరు'లో నిధుల దుర్వినియోగం

గత మూడు సంవత్సరాలుగా ఇందుకూరు మాజీ సర్పంచ్ ట్రాక్టర్ వాడుకుంటున్నారున్న పంచాయతీ శాఖ అధికారులు

దేవీపట్నం మండలం. ఉదయం న్యూస్

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి.. చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి.. ప్రజలకు మెరుగైన సేవలందించాలి.. ఇదీ గత ప్రభుత్వ హయాంలో వైకాపా పాలనలో ఇందుకూరు పంచాయతీకి ట్రాక్టర్ మంజూరు చేయడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం. కానీ, అక్కడ సీన్ రివర్స్ అయింది. ప్రజా అవసరాల కోసం వచ్చిన ప్రభుత్వ వాహనం, సర్పంచ్ వ్యక్తిగత సామ్రాజ్యానికి బానిసగా మారిపోయింది. గత మూడేళ్లుగా ఆ ట్రాక్టర్ ముఖం కూడా గ్రామ ప్రజలు చూడలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

నిధులు పంచాయతీవి.పనులు సర్పంచ్‌వి

దేవీపట్నం మండలం ఇందుకూరు పంచాయతీలో గత వైసిపి పాలనలో ప్రభుత్వ నిధులతో ఒక ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. గ్రామంలో పారిశుధ్య పనులు మెరుగుపడతాయని, వీధులన్నీ శుభ్రమవుతాయని స్థానికులు ఆశపడ్డారు. కానీ, ఆ వాహనం పంచాయతీ పరిధిలోకి వచ్చిన మొదటి రోజు నుంచే దారి తప్పింది. పంచాయతీ పనులకు ఒక్క రోజు కూడా వాడని ఈ ట్రాక్టర్‌ను, సర్పంచ్ తన సొంత పనులకు, వ్యక్తిగత వ్యాపారాలకు ఇష్టానుసారంగా వాడుకుంటూ వస్తున్నారు. గ్రామ నిధులతో కొన్న వాహనాన్ని సర్పంచ్ తన సొంత ఆస్తిగా ఎలా వాడుకుంటారు? మూడు సంవత్సరాలుగా ఈ దోపిడీ జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మూడేళ్లుగా మాయం. ఎక్కడుందో ఎవరికీ తెలియదు

సాధారణంగా పంచాయతీ వాహనాలు గ్రామ సచివాలయం వద్దో లేక పంచాయతీ కార్యాలయం వద్దో ఉండాలి. కానీ, ఇందుకూరు పంచాయతీ ట్రాక్టర్ మాత్రం గత మూడేళ్లుగా ఎక్కడ ఉందో గ్రామ ప్రజలకు స్పష్టత లేదు. అది కేవలం సర్పంచ్ గారి వ్యక్తిగత పనుల నిమిత్తం, ఆయనకు సంబంధించిన ప్రదేశాలలోనే తిరుగుతోందని గ్రామస్థులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం కూడా ఆ ట్రాక్టర్ పంచాయతీ పరిధిలో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం.

పట్టించుకోని అధికారులు.. పేరుకుపోయిన చెత్త

ఒకపక్క గ్రామంలో పారిశుధ్యం క్షీణించి, చెత్తాచెదారం పేరుకుపోతున్నా.. ట్రాక్టర్ లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తూ, సొంత లాభం కోసం వాడుకుంటున్నా స్థానిక పంచాయతీ అధికారులు కానీ, ఉన్నతాధికారులు కానీ కనీసం నిలదీసిన పాపాన పోలేదు. గత ప్రభుత్వంలో ఉన్న రాజకీయ పలుకుబడి చూసుకునే సర్పంచ్ ఈ రకమైన అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో.. ఇలాంటి అక్రమాలపై తక్షణమే విచారణ జరపాలని ఇందుకూరు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

గత మూడేళ్లుగా ట్రాక్టర్ ఎక్కడెక్కడ తిరిగింది?

దానివల్ల పంచాయతీకి జరిగిన నష్టం ఎంత?

ప్రభుత్వ వాహనాన్ని వ్యక్తిగత పనులకు వాడుకున్నందుకు సర్పంచ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

అనే విషయాలపై ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఆ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పంచాయతీ అవసరాలకు ఉపయోగపడేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

స్వాధీనం చేసుకుంటాం. పంచాయతీ సెక్రెటరీ

ఇందుకూరు మాజీ సర్పంచ్ గత మూడు ఏళ్లుగా వాడుతున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుంటామని ఇందుకూరు పంచాయతీ సెక్రటరీ వివరణ ఇవ్వడం జరిగింది. గత మూడు వేలుగా వ్యక్తిగతంగా ట్రాక్టర్ వాడుకున్న వైసీపీ మాజీ సర్పంచ్ పైన ఉన్నతాధికారులు ఎంక్వయిరీ ఏసి చర్యలు తీసుకుంటారా లేదా అనేది తర్వాత భాగంలో చూడాలి

ఎమ్మెస్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో వసూళ్లకు పాల్పడిన హెచ్ఏం పై చర్యలు తీసుకోవాలి

ఎమ్ఆర్ఒకి వినతిపత్రంని అందచేసిన ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంఎస్ నగర్‌లో ఉన్న జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం గారు పదవ తరగతి విద్యార్థుల దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన పరీక్షల ఫీజు కంటే అదనంగా డబ్బులు వసూలు చేయడం జరుగుతోందని, అలాగే టీసీ (టిసి) పేరుతో పేద విద్యార్థుల వద్ద నుండి రూ.300 నుండి రూ.400 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఈ అక్రమ వసూళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈరోజు పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర నాయకుడు రఘునాథ్ మరియు ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు తహసిల్దార్ శ్రీనివాసులు గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులపై ఆర్థిక భారం మోపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య హక్కు అందరికీ సమానంగా అందాల్సి ఉండగా, ఇలాంటి హెచ్ఎం లు విద్యార్థుల నిరుపేద పరిస్థితిని ఆసరాగా చేసుకొని అదనపు ఫీజులు వసూలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా వివిధ రకమైనటువంటి పథకాలు పెట్టి విద్యార్థులకు ఉచిత విద్య బోధను అందించాలని కష్టపడుతూ ఉంటే ఇలాంటి వారు మాత్రం వారి స్వలాభాల కోసం విద్యార్థులను పీడించడం భావ్యం కాదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.హెచ్ఎం గారు ఈ సంవత్సరం మాత్రమే కాకుండా ఆమె పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు అయినప్పటి నుండి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది వెంటనే విద్య శాఖ అధికారులు విచారణ జరిపి అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థులకు తిరిగి చెల్లించి , హెచ్ఎం ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం నాయకులు బాబ, విష్ణు, నాయుడు తదితరులు పాల్గొన్నారు

జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు.

నంద్యాల .మే 25 :-ఉదయం న్యూస్ ప్రతినిధి.

ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

మహానాడు వేడుకలకు వేళాయె...

27న బోడబండ పుణ్యక్షేత్రం నందు మహానాడు వేడుకలు ప్రారంభం.

తుగ్గలి:ఉదయం న్యూస్:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పత్తికొండ శాసనసభ్యులు సూచనల మేరకు మండల పరిధిలోని గల బోడబండ దేవస్థాన పుణ్యక్షేత్రం నందు ఈనెల 27,28 తేదీలలో బుధ, గురువారాలలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరిలు తెలియజేశారు.సోమవారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ఇంధనాలు పొదుపు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ గా నిర్వహిస్తున్నారని వారు తెలియజేశారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు 5వ క్లస్టర్ పరిధిలోని గల తుగ్గలి,రాతన,జొన్నగిరి,ఎర్రగుడి, రాంపురం,గిరిగేట్ల,అమీనాబాద్,మిద్దె తాండ,బాట తాండ,ఉపర్లపల్లె,ఎల్లమ్మ గుట్ట తాండ,కడమకుంట్ల గ్రామాల పరిధిలోని గల మండల కమిటీ సభ్యులు క్లస్టర్ యూనిట్ పూతి ఇంచార్జిలు టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.రెండు రోజులపాటు నిర్వహించే ఈ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెలుగుదేశం శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరిలు తెలియజేశారు.

బద్వేల్ లో మహానాడు ను విజయవంతం చేస్తాం

డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం లో ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని అన్ని మండలలో 12 క్లస్టర్ పరిధిలో ఈ నెల 27, 28 తేదీలలో వర్చువల్ లో మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జీలు, కుటుంబ సాధికార సారథులు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ గారి అభిమానులు మరియు ప్రజలు వేలాదిగా హాజరై, మహానాడు కార్యక్రమని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార మేళ కార్యక్రమంలో

జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రజాపాలన ప్రగతి ప్రాణాళిక 99 పక్రియ భాగంగా పోషకాహార మేళ లో భాగంగా స్టాల్ లో ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసారు. చాలా బాగున్నాయని, అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఇలాంటి ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ సంబంధించి పలు పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ వారం మహిళ శిశు సంక్షేమం భాగంగా ఇక్కడ పోషకాహార మేళ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించాం. ప్రతి వారం వారిగా గర్భిణీ మహిళలకు ఆకుకూరలు, పండ్లు, ప్రకృతిలో లభించే రకరకాల ఆహారాలు ఇలా ప్రతిదీ ప్రభుత్వం అందిస్తుందనీ వీటిని తినడం ద్వారా గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తుందని శిశువు జన్మించిన తరవాత కూడా కొన్ని వారాల పాటు ఈ పోషకాహారం ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూ ఓ శారద, డిఆర్ డిఓ జయదేవ్ ఆర్య, సిపిఓ దశరథం, డి ఎచ్ ఓ సువర్ణ, డిటిసిపిఓ రాము, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే నేనే స్వయంగా వేలాది మంది రైతులతో కలెక్టరేట్‌ను ముట్టడిస్తా:

ప్రభుత్వానికి హరీశ్ రావు డెడ్ లైన్?

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

సిద్దిపేట గడ్డపై 45 రోజుల్లో పూర్తి రైతుబంధు ఇస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం 63 రోజులైనా ఆ మాట నిలబెట్టుకోలేదు.
ఎన్సాన్ పల్లి వడ్ల కొనుగోలు కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్.
సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. కల్లాల్లో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. వడ్ల కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్:
రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది రైతులు ఇవాళ హరిగోస పడుతున్నారు.
ఈ ప్రభుత్వానికి రైతులంటే పట్టింపు లేదు, లెక్కలేదు. యూరియా సరఫరా, కరెంటు, రైతుబంధు ఇవ్వడంలో ఫెయిల్ అయిన ప్రభుత్వం.. ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనడంలో కూడా పూర్తిగా విఫలమైందిగతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కాదు, ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి. ఇలా ఏ ముఖ్యమంత్రి ఉన్నా కూడా రైతులకు ఇంత బాధ, కష్టం ఎన్నడూ రాలేదు. రాష్ట్రంలో కోటి 40 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే.. ఆదివారం వరకు 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, 70 లక్షల టన్నులే కొంటామంటున్నారు. అంటే మిగతా 70 లక్షల టన్నులు రైతులు దళారులకు అమ్ముకుని నష్టపోవాలా,
వడ్లు కొనడం చేతగాక కేంద్రం మీద నెపం నెడుతున్నారు. కేంద్రం కొనకపోతే ఆనాడు కేసీఆర్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రం మెడలు వంచారు.
కేంద్రం కొనకున్నా, రైతులకు నష్టం కలగకుండా కేసీఆర్ కొనుగోలు చేశారు. మీకు చేతనైతే ఢిల్లీ పోయి కొట్లాడండి కానీ రైతులను నట్టేట ముంచకండి. వెంటనే మక్కలు, సన్ ఫ్లవర్, జొన్నలు అమ్మిన రైతులకు ఆ డబ్బులు ఖాతాల్లో జమ చేయాలి. రెండు, మూడు రోజుల్లో వడ్ల కొనుగోళ్లలో వేగం పెంచి, తరుగు లేకుండా కొని, లారీలు, గన్నీ బ్యాగులు పంపకపోతే, స్వయంగా నేనే వేలాది మంది రైతులను వెంటబెట్టుకుని వెళ్లి నిరవధిక ధర్నా చేపట్టి కలెక్టరేట్ ను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజల నడ్డి విరుస్తూ రైతులకు భరోసా అంటూ, బీజేపీ మోసపూరిత యాత్రలు చేస్తోంది

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, ప్రజల అసలు సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు రైతు ఘోష, బీజేపీ భరోసా, పేరుతో బస్సు యాత్రలు చేపట్టడం పూర్తిగా రాజకీయ డ్రామా. నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రైతులపై సాగు వ్యయం భారీగా పెరిగింది. ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు అన్నీ పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో, లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం సహకరించడం లేదు తెలంగాణ ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే అనుమతి ఇచ్చింది. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అదనంగా పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా కేంద్రం అనుమతి ఇవ్వలేదు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది.
రాష్ట్రవ్యాప్తంగా 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాం. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 8,749 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించింది.

ఆలయాల అభివృద్ధి కూటమితోనే సాధ్యం

బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు. కర్నాటి.ఎల్లారెడ్డి

బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి

ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనదని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర సోమవారం మఠం, జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి మఠం, శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆయా మఠాల అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆలయాలలో భక్తులకు అన్ని రకాల సకల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సమృద్ధిగా నిధులను విడుదల చేసి పనులను శరవేగంగా చేస్తున్నారన్నారు.
మండల కేంద్రంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి, పర్యటకుల సౌకర్యార్థ కోసం చేయవలసిన అభివృద్ధి పనుల కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రసాదం పథకం కింద నిధులను విడుదలకు చివరి దశలో ఉందన్నారు. వచ్చే రెండు నెలల్లో నిధులను విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రసాదం పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం రూపు రేఖలు మారిపోతాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉండటంతోపాటు అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు వెళుతుందన్నారు ఏ రాష్ట్రంలో చూసిన కాషాయ జెండా రెపరెపలాడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఆయన వంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, కటారు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

కంది కట్కూరు శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిరిసిల్ల రూరల్ సి ఐ .

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్

మే 25 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామం లోని కందివారి ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ మహా జాతర ఈ నెల 27 28 తేదీలలో ఉండగా సోమవారం రోజు సిరిసిల్ల రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు స్థానిక ఎస్ ఐ అశోక్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ జాతరలో బండ్లు తిరిగే సందర్భంలో డ్రైవర్లు మద్యం సేవించి ట్రాక్టర్లు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు భక్తులందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినచో వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ టెంపుల్ నిర్వాహకులు కంది రాజిరెడ్డి కంది శ్రీనివాస్ రెడ్డి కంది లింగ రెడ్డి గుర్రం వెంకట్రామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి కంది బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రారంభమైన రోహిణి కార్తె.. భానుడి భగభగలు...

అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక!

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

సోమవారం నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానుంది. జూన్ 8వ తేదీ వరకు కొనసాగే ఈ కార్తె కాలంలో ఎండల తీవ్రత గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండ వేడిమి వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్, తీవ్ర అలసట, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజంతా తరచుగా నీరు తాగాలని, కేవలం దాహం వేసినప్పుడే కాకుండా మధ్యమధ్యలో పానీయాలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ ధరించాలని, లేత రంగు కాటన్ దుస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. శరీరాన్ని చల్లబరిచేందుకు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం మరియు ఓఆర్ఎస్ (ూ=ూ) పానీయాలు తీసుకోవడం మేలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే పుచ్చకాయ, దోసకాయ, ఖర్బూజ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ ప్రతినిధి బృందం సమావేశమైంది

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

సీపీఐ శాసనసభ్యుడు కూనమనేని సాంబశివ రావు నేతృత్వంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కలిశారు. కార్మికులకు కనీస వేతనాల పెంపు నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా రైతుల అంశంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినప్పటికీ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని అన్నారు. కేంద్రం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి
నష్టం వచ్చినా రైతులు ఇబ్బందులు పడొద్దని మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, నాయకులు పశ్య పద్మ, ఈ. నరసింహ చాడ వెంకట్ రెడ్డి, బాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు.

అన్నదాత సమస్యలు పట్టవా ఆర్డీవో గారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

అకాల వర్షాలు కురిస్తే ఎవరు బాధ్యత వహిస్తారు ఎక్కడికక్కడ ఆందోళనలు జరుగుతున్నా ఎందుకు పట్టింపు లేదు. మీ ఉన్నతాధికారులు సైతం ఫోన్లు లిఫ్ట్ చేయట్లేదు, మీరైనా కేంద్రాల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను వినండి 43 కిలోలు తూకం వేసి రైతుల పొట్టగొడుతున్నారు. మిల్లర్లతోనే మాట్లాడుకోవాలని జిల్లా అధికారులు సూచించడం ఎంతవరకు న్యాయంతెల్లవారుజాము నుండి 18 గ్రామాల రైతులు నాకు ఫోన్ చేశారు. సింగిల్ విండో సొసైటీల చైర్మన్లు అనేక సమస్యలు నా దృష్టికి తెచ్చారు రైతుల సమస్యలపై సిద్దిపేట ఆర్డివో సదానందంతో మాట్లాడిన హరీష్ రావు. అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సొసైటీల చైర్మన్ లకు సూచించిన హరీష్ రావు సూచించారు.
43 కిలోల ధాన్యం తూకంతో రైతుల పొట్ట కొడుతున్నారని, రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ విషయంపై సోమవారం సిద్దిపేట ఆర్డీవో సదానందం కు హరీష్ రావు ఫోన్ చేశారు. ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసినప్పటికీ స్పందించడం లేదని, అందుకే రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఆర్డీవో కు సూచించారు. మిట్టపల్లి, నంగునూరు గ్రామాల్లో రైతులు రాస్తారోకో చేస్తున్నారని తెలిపారు. నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలాలకు సంబంధించి దాదాపు 18 గ్రామాల రైతులు తనకు ఫోన్ చేసి బాధపడ్డారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఎవరికి ఫోన్ చేసినా స్పందించడం లేదని, అకాల వర్షాలు కురిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకు రైతుల బాధలు వర్ణనాతీతంగా మారడంతో సింగిల్ విండో సొసైటీల చైర్మన్లు తన వద్దకు వచ్చారని, సమస్యలు తీవ్రం కావడంతో వారు కూడా చేసేదేమీ లేక వారి బాధలు తనతో మొరపెట్టుకున్నారని ఆర్డీవోకు వివరించారు. 43 కిలోల తూకం వేస్తున్నారని డిఎస్ఓ దృష్టికి తీసుకెళ్తే రైతులని మిల్లర్లతో మాట్లాడుకోవాలని చెప్పడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒక అధికారిగా బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఏ ఏ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయో ఆ గ్రామాల జాబితాను ఆర్డీవోకు తెలిపారు. మళ్లీ సమస్యలు ఉత్పన్నం కాకుండా పర్యవేక్షించాలని సూచించారు.

ఇంధన ధరల పెంపుతో సామాన్యులు గగ్గోలు

రాయచోటి, మే 25:(ఉదయం ప్రతినిధి)

ఇంధన ధరలు పెంచడంతో సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. 10 రోజుల్లో మూడు దఫాలు ఇంధన ధరలు పెంచడంతో సామాన్యులు నడ్డి విరుగుతోందని విమర్శించారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగిపోతూ సామాన్య ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెడుతున్నాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదలతో పాటు ప్రభుత్వాలు విధిస్తున్న భారీ పన్నుల భారం ప్రజలపై మోపడం దారుణమన్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో రవాణా ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పది రోజుల వ్యవధిలోనే నాలుగు సార్లు ఇంధన ధరలు పెంచడం ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనన్నారు. మే 15న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.3 చొప్పున పెంచగా, మే 19న పెట్రోల్‌పై 95 పైసలు, డీజిల్‌పై 97 పైసలు, మే 23న పెట్రోల్‌పై 97 పైసలు, డీజిల్‌పై 99 పైసలు, మే 25న తాజాగా పెట్రోల్‌పై రూ.2.87, డీజిల్‌పై రూ.2.85 పెంచారని వివరించారు. మొత్తంగా పది రోజుల్లోనే పెట్రోల్ ధర లీటరుకు రూ.7.79, డీజిల్ ధర రూ.7.81 పెరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనే దేశంలో అత్యధిక ఇంధన ధరలు ఉన్నాయని, పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు రూ.10 వరకు ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు కూటమి ప్రభుత్వం మద్దతు ఇస్తూ ప్రజలపై మరింత భారం మోపుతోందని మండిపడ్డారు. పొరుగు రాష్ట్రాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంధన ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చమురు కొరత ఉండదు.. ధరలు పెరగవు అంటూ హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు, నేడు వరుసగా ధరలు పెంచుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ధరలు తగ్గించాలని ఇదివరకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టి, ప్రభుత్వానికి విన్నవించినా కానీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోక, వరుసగా ధరలను పెంచుకుంటూనే పోతున్నారన్నారు. దీనివల్ల ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. ప్రజల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఇంధన ధరల పెంపును ఉపసంహరించు కోవాలని, లేనిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారువి ఆర్ ఓల సంఘ రాష్ట్ర నాయకుడు మద్దిరాల హేమానాథ రెడ్డి ఇటీవల రెండు మోకాలి చిప్పల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం గాలివీడులో ఆయనను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాలివీడు మండలం పందికుంట గ్రామం బత్తినవాండ్లపల్లెకు చెందిన ధర్మారెడ్డి కుమారుడికి ఇటీవల వివాహం అయింది. ఈ సందర్భంగా ఆదివారం బత్తినవాండ్లపల్లె కు వైఎస్ఆర్ సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బత్తిన ఇరగంరెడ్డి నివాసంలో శ్రీకాంత్ రెడ్డి తేనీటి విందు స్వీకరించారు. లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం నరసింహారాజుగారిపల్లె నివాసి, సబ్ స్టేషన్ ఉద్యోగి చిట్రాజు ఆనంద రాజు గుండె పోటుతో ఇటీవల మృతి చెందారు. నరసింహారాజుగారిపల్లె లో ఆనంద రాజు కుటుంభాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. అతని చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంభానికి తోడుగా ఉంటామని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం పర్వతరెడ్డిగారిపల్లె కు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త మండ్ల లక్ష్మినారాయణ తల్లి ఈశ్వరమ్మ మృతి చెందారు. పర్వత రెడ్డిగారిపల్లె కు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ఈశ్వరమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ఇలా చేస్తే తగ్గుతుంది..!

కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబశ్రీనవతీ జూఖఱఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో

నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదూ వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

చలికాలంలో వెల్లుల్లి తింటే..

చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.

జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళు, కూరల్లో కలిపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించ డంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాల ను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి



మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..

మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శు భ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

ముఖం మెరుస్తుందట..

ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.

పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బ్రెర్లీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.

ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.

వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, ఆశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.

ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.

ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.

వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.

కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.

షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.

కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.

ప్లేఆఫ్స్‌లోకి రాజస్థాన్

ముంబయిపై విజయం
ఆర్చర్ ఆల్‌రౌండ్ ప్రదర్శన

ముంబయి : రాజస్థాన్ రాయల్స్ అదరగొట్టింది. ప్లేఆఫ్స్ చేరాలంటే తప్పక నెగ్గాల్సిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆ జట్టు సత్తా చాటింది. జోఫ్రా ఆర్చర్ ఆల్‌రౌండ్ మెరుపులతో ముంబయి ఇండియన్స్‌ను ఓడించింది. జురెల్, బర్గర్, బ్రిజేశ్, యశ్‌రాజ్ కూడా రాజస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించారు. సమష్టి ప్రదర్శన చేసిన ఆ జట్టు 30 పరుగుల తేడాతో ముంబయిపై గెలిచి టాప్-4లో చోటు దక్కించుకుంది. ఆదివారం మొదట రాజస్థాన్ 8 వికెట్లకు 205 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (38; 26 బంతుల్లో 3x4, 2x6), ఆర్చర్ (32; 15 బంతుల్లో 1x4, 3x6) విలువైన ఇన్నింగ్స్ ఆడారు. ఛేదనలో ఆర్చర్ (3/17) విజృంభించడంతో ముంబయి 20 ఓవర్లలో 9 వికెట్లకు 175 పరుగులే చేసింది. బర్గర్ (2/43), బ్రిజేశ్ (2/26), యశ్‌రాజ్ (2/44) కూడా బంతితో రాణించారు. ముంబయి జట్టులో సూర్యకుమార్ (60; 42 బంతుల్లో 3x4, 4x6), హార్దిక్ (34; 15 బంతుల్లో 3x4, 2x6), జాక్స్ (33; 18 బంతుల్లో 3x4, 2x6) మాత్రమే పోరాడారు. ఛేదనలో ముంబయి సైతం ఆరంభంలో తడబడింది. పేసర్ ఆర్చర్ విజృంభించడంతో 38 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. తొలి ఓవర్లోనే రోహిత్‌ను డకౌట్ చేసిన ఆర్చర్.. తన రెండో ఓవర్లో నమన్ ధీర్ (6) కథ ముగించాడు. రికెల్టన్ (12), తిలక్ వర్మ (3) కూడా పెవిలియన్ చేరిపోవడంతో ముంబయి ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ స్థితిలో ఈ సీజన్లో పెద్దగా రాణించని సూర్యకుమార్ నిలిచాడు. దూకుడుగా ఆడుతూ స్కోరు పెంచాడు. విల్ జాక్స్ కూడా జోరందుకోవడంతో 10 ఓవర్లకు 90/4తో ముంబయి పుంజుకుంది. జాక్స్ ఔటైనా.. హార్దిక్ విరుచుకుపడ్డాడు. దీంతో ముంబయి సాధించాల్సిన రన్‌రేట్ అదుపులోకి వచ్చింది. మరోవైపు ధాటిని కొనసాగించిన సూర్య 32 బంతుల్లో అర్ధసెంచరీ అందుకున్నాడు. 15 ఓవర్లకు 147/5తో ముంబయి లక్ష్యం వైపు వెళ్తున్నట్లు కనిపించింది. కానీ 16వ ఓవర్లో హార్దిక్‌ను ఔట్ చేసిన ఆర్చర్.. 3 పరుగులే ఇచ్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. సమీకరణం 24 బంతుల్లో 56 పరుగులుగా ఉన్న స్థితిలో బోష్ (2) కూడా ఔటైపోవడంతో ముంబయిపై ఒత్తిడి పెరిగిపోయింది. తర్వాత సూర్యను బర్గర్ పెవిలియన్ చేర్చడంతో ముంబయి పనైపోయింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న వైభవ్ సూర్యవంశీ (4) స్వల్ప స్కోరుకే ఔటైపోయాడు. 54 పరుగులకే 3

వికెట్లు పడిపోయాయి! అయినా రాజస్థాన్ స్కోరు 200 దాటింది. బ్యాటర్లు తలోచేయి వేయడమే ఇందుకు కారణం. రాజస్థాన్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. గొప్ప ఆరంభమేమీ దక్కలేదు. జైస్వాల్ (27; 17 బంతుల్లో 1x4, 3x6), వైభవ్‌తో తొలి వికెట్‌కు 3.4 ఓవర్లలో 33 పరుగులు జోడించినా.. అందులో వైభవ్ చేసింది 4 పరుగులే. ఈ స్థితిలో రాజస్థాన్‌కు డబుల్ షాక్ తగిలింది. జైస్వాల్‌తో పాటు వైభవ్ ఓవర్ తేడాతో డగౌట్ చేరిపోయారు. జైస్వాల్‌ను జాక్స్.. వైభవ్‌ను దీపక్ చాహర్ ఔట్ చేశారు. పరాగ్ (14) కూడా నిలవలేదు. ఈ స్థితిలో జురెల్, శానక (29; 15 బంతుల్లో 3x6) వికెట్ల పతనాన్ని ఆపారు. శానక సిక్స్‌ల వేటలో సాగడంతో 10 ఓవర్లకు 94/3తో రాజస్థాన్ కోలుకుంది. శానక ఔటైనా.. జురెల్ దూకుడు కొనసాగించడంతో ఆ జట్టు స్కోరు తగ్గలేదు. ఫుజన్‌ఫర్ వేసిన 12వ ఓవర్లో 2 ఫోర్లు, ఓ సిక్స్ బాదిన జురెల్.. ఆ తర్వాత బోష్ ఓవర్లో వెనుదిరిగాడు. ఫెరీరా (18) కూడా నిలవకపోవడంతో రాజస్థాన్ ఓ మోస్తరు స్కోరైనా చేస్తుందా అనిపించింది. 16వ ఓవర్లో జట్టు స్కోరు 139 వద్ద ఫెరీరా ఔటయ్యాడు. కానీ ఆర్చర్ అనూహ్యంగా చెలరేగాడు. ఎడాపెడా షాట్లు ఆడి స్కోరు పెంచాడు. జడేజా (19 నాటౌట్), బర్గర్ (10 నాటౌట్) కూడా ఓ చేయి వేయడంతో రాయల్స్ స్కోరు 200 దాటింది.

దిల్లీ క్యాపిటల్స్ విజయం

రాణించిన రాహుల్, కుల్‌దీప్.. కోల్‌కతా పరాజయం

కోల్‌కతా : దిల్లీ క్యాపిటల్స్ విజయంతో ముగించింది. ముంబయిపై గెలిచి రాజస్థాన్ ప్లేఆఫ్స్ చేరడంతో ప్రాధాన్యత కోల్పోయిన మ్యాచ్‌లో దిల్లీ 40 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఓడించింది. మొదట దిల్లీ 5 వికెట్లకు 203 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (60; 30 బంతుల్లో 5ఐ4, 4ఐ6) టాప్ స్కోరర్. అక్షర్ పటేల్ (39), డేవిడ్ మిల్లర్ (28), అభిషేక్ పోరెల్ (22) కూడా రాణించారు. సౌరభ్ దూబె (2/28) ఆకట్టుకున్నాడు. ఛేదనలో కోల్‌కతా 18.4 ఓవర్లలో 163 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ అజింక్య రహానె (63; 39 బంతుల్లో 4ఐ4, 4ఐ6) మాత్రమే పోరాడాడు. కుల్‌దీప్ యాదవ్ (3/29), ఎంగిడి (3/27), స్టార్క్ (2/26) కేకేఆర్‌ను దెబ్బతీశారు. భారీ ఛేదనలో కోల్‌కతా దీటుగా ఆడింది. ఓపెనర్లు రహానె, అలెన్ (20; 13 బంతుల్లో 3ఐ4, 1ఐ6) తొలి వికెట్‌కు 4.2 ఓవర్లలోనే 43 పరుగులు జత చేసి మెరుపు ఆరంభం అందించారు. అకిబ్ నబి వేసిన నాలుగో ఓవర్లో రహానె వరుసగా రెండు సిక్స్‌లు బాదాడు. అలెన్ వెనుదిరిగినా.. మనీష్ పాండే (25; 16 బంతుల్లో 2ఐ4, 2ఐ6) జతగా రహానె దూకుడు కొనసాగించాడు. అక్షర్ పటేల్ వేసిన ఎనిమిదో ఓవర్లో ఈ జంట చెలరేగిపోయింది. ఈ ఓవర్లో రహానె రెండు, పాండే ఒక సిక్స్ బాదడంతో 21 పరుగులొచ్చాయి. 8 ఓవర్లకు 85/1తో కోల్‌కతా లక్ష్యం దిశగా సాగింది. అయితే ఓవర్ తేడాతో పాండే, గ్రీన్ (2) ఔట్ కావడంతో కేకేఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఒకవైపు వికెట్లు పడుతున్నా రహానె ఆగలేదు. 31 బంతుల్లోనే అతడు అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతడికి తోడు రోమన్ పావెల్ కూడా దూకుడుగా ఆడడంతో కోల్‌కతా 13 ఓవర్లకు 126/3తో నిలిచింది. అయితే తర్వాతి ఓవర్లో రహానె, రింకు సింగ్ (0)లను వరుస బంతుల్లో ఔట్ చేసిన కుల్‌దీప్.. కోల్‌కతాను ఒత్తిడిలోకి నెట్టాడు. ఆపై రోమన్ పావెల్ (29; 21 బంతుల్లో 3ఐ4, 1ఐ6) పోరాటం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగింది.

స్టైలిష్ లుక్‌లో ఐశ్వర్య రాజేష్

తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తమిళ చిత్రాల ద్వారా సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ 'కౌసల్య కృష్ణమూర్తి' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత పలు తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ సరైన బ్రేక్ కోసం కొంతకాలం ఎదురుచూడాల్సి వచ్చింది. ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో తెలుగులో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని మంచి గుర్తింపును సంపాదించుకుంది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా కెరీర్‌ను కొనసాగిస్తోంది. సినిమాల్లో ఎక్కువగా గ్లామర్ షోకు దూరంగా కనిపించే ఐశ్వర్య రాజేష్, సోషల్ మీడియాలో మాత్రం అప్పుడప్పుడూ స్టైలిష్ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ భామకు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలలో ఐశ్వర్య రాజేష్ బ్లాక్ కలర్ టైట్ డ్రెస్‌లో స్టైలిష్ లుక్‌లో కనిపించింది. చేతులను పైకెత్తి విభిన్న యాంగిల్స్‌లో ఫోజులు ఇస్తూ ఆకట్టుకుంది. మెడలో చైన్, చేతికి ఉంగరం ధరించి, హెయిర్ స్టైల్‌ను సింపుల్‌గా ఉంచడం ఆమె లుక్‌ను మరింత ఎలిగెంట్‌గా మార్చింది. మొత్తంగా ఈ ఫొటోలలో ఐశ్వర్య రాజేష్ స్టైలిష్ అండ్ గ్లామరస్ లుక్‌లో మెరిసిపోతూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.

అంజలి ఖాతాలో బంపర్ ఆఫర్..

హీరోయిన్ అంజలి ప్రస్తుతం కూడా క్రేజీ ప్రాజెక్టులతో వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. గత ఏడాది విడుదలైన 'మదగజరాజా' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అంజలి, తాజాగా ఒక బంపర్ ఆఫర్ దక్కించుకున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా .. సమాచారం ప్రకారం.. అంజలి తన కెరీర్ ఆరంభంలో జతకట్టిన ఓ హీరో సరసన మరోసారి రొమాన్స్ చేయబోతోంది. కోలీవుడ్ టాలెంటెడ్ హీరో జీవా, అంజలి కాంబినేషన్‌లో గత 2007 లో వచ్చిన 'కత్రదు తమిజ్' (తెలుగులో 'కళాశాల రఘురామ్') సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఆ మూవీలో వీరిద్దరి నటనకు, కెమిస్ట్రీకి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. దాదాపు 19 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ హిట్ పెయిర్ మళ్లీ ఒకే స్క్రీన్‌పై కనిపించబోతుండటంతో అటు అభిమానుల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు, ఆసక్తి నెలకొన్నాయి.

3 రోజుల్లోనే భారీ కలెక్షన్స్

రాబట్టిన 'దృశ్యం-3'

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇప్పటికీ వరుస సినిమాల్లో నటిస్తూ కుర్ర హీరోలకు గట్టి పోటీనిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ హిట్లు సాధిస్తున్న ఆయన క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానూ నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. జీనియస్ డైరెక్టర్ జోసెఫ్ దర్శకత్వంలో వచ్చిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం-3'. ముందుగా వచ్చిన రెండు భాగాలు బ్లాక్ బస్టర్ హిట్ కాగా.. మూడో పార్ట్ కూడా ఊహించని విధంగా విడుదలైన రోజు నుంచి యావరేజ్ టాక్ దక్కించుకుంటున్నప్పటికీ కలెక్షన్ల పరంగా మాత్రం భారీగా రాబడుతోంది. మూడే రోజుల్లో రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సరికొత్త రికార్డ్ సృష్టించింది. మిక్స్డ్ టాక్ వచ్చినప్పటికీ జార్జ్‌కుట్టి పాత్రపై ఉన్న క్రేజ్ కారణంగా తొలి వారంలోనే భారీ కలెక్షన్లు రాబడుతూ దూసుకుపోతోంది. ఈమేరకు మోహన్ లాల్ ట్విట్టర్ ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ విషయాన్ని తెలుపుతూ.. "13 సంవత్సరాలుగా ఈ ప్రయాణంలో మాతో పాటు ఉన్నందుకు ధన్యవాదాలు. ఈ కథపై మీకున్న ప్రేమ మద్దతు, నమ్మకం మమ్మల్ని వినమ్రులను చేస్తూనే ఉన్నాయి" అని మోహన్‌లాల్ రాసుకొచ్చారు. కాగా.. ట్రేడ్ వర్గాల ప్రకారం.. ఇప్పటికి 'దృశ్యం-3' సినిమా మూడు రోజుల్లో రూ. 117.17 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు బుక్‌పై షోలో మూడో రోజు ఏకంగా 362.05ని టికెట్లు అమ్ముడైనట్లు మేకర్స్ వెల్లడించగా.. మే24న సండే కావడంతో కలెక్షన్లు మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దృశ్యం ఫ్రాంచైజీని తెలుగులోనూ రీమేక్ చేసిన విషయం తెలిసిందే. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన మొదటి రెండు భాగాలను తెలుగులో తీశారు. కానీ ఇప్పుడు 'దృశ్యం-3' చిత్రాన్ని రీమేక్ చేయకుండా తెలుగులోకి డబ్బింగ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.